ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 23.4
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 10 ఆగస్టు 2024



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	587.70 (305.9222)	4,13,660	3,06,090
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.55 (3.58)	289.35	92.70
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	167.78 (35.28)	2,30,195	2,42,278

చికెన్ ధరలు | లైవ్ : రూ.108 | డ్రెస్ : రూ.180 | స్కిన్‌లెస్ : రూ.200

సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ (రక్షణగోడ) కూలిన ఘటనపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. హైదరాబాద్ మహానగరానికి వేసవిలోనూ తాగునీటినందించే ఉద్దేశంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును హడావిడిగా చేపట్టడం వల్లే ప్రాజెక్టు పనుల్లో డిజైన్ లోపాలు, నాణ్యత లోపించి ప్రమాదానికి దారితీసిందని అధికార కాంగ్రెస్ విమర్శిస్తోంది. గోడకూలిందీ, పనులు జరుగుతున్నదీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనేనని, ఈ ప్రభుత్వానికి, పెద్దలకు అవగాహనరాహిత్యమే ప్రమాదానికి కారణమని బీఆర్‌ఎస్ ప్రతివిమర్శలు చేస్తోంది.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)



నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద పంప్‌హౌస్‌లో నీటమునిగిన రక్షణ గోడ

సుంకిశాలపై రాజకీయ దుమారం

ప్రాజెక్టే అనవసరంగా చేపట్టారని విమర్శిస్తోన్న కాంగ్రెస్ » బాధ్యత వహించకుండా తప్పించుకునేందుకే ఈ వాదన చేస్తున్నారని బీఆర్‌ఎస్ కౌంటర్

హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని అందించే ఈ పథకంపై మొదటి నుంచి వివాదాలే ముసురుకున్నాయి. ఈ పథకమే వద్దని 1994లో ప్రజలు ఆందోళనలు చేయడం వల్లే ఇటు నల్లగొండ జిల్లా రైతాంగానికి సాగునీరు, తాగునీటితోపాటు, హైదరాబాద్‌కు తాగునీటిని అందించేందుకు ఎస్‌ఎల్‌బీసీకి సమాంతరంగా అప్పట్లో ఏఎమ్మార్పీ లిఫ్టును చేపట్టామని, దాన్నుంచి ఇస్తున్న నీటితో హైదరాబాద్‌కు సరిపడా తాగునీరందుతోందని, కేవలం కమీషన్ల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే సుంకిశాల ప్రాజెక్టును వేసవిలో నీటికొరత పేరుతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెరమీదకు తెచ్చిందని బలంగా ఆరోపిస్తుండడం తాజాగా చర్చకు దారితీసింది.

సాగర్ ప్రాజెక్టులో నీరు తగ్గితేనే మళ్లీ పనులు ముందుకు

సుంకిశాల ప్రాజెక్టు పనులు దాదాపు 70శాతం పూర్తవగా, ఇంకా 30శాతం పెండింగ్‌లో ఉన్నాయి. కీలకమైన మిడ్ టన్నెల్ పంపుహౌస్ తాజాగా గోడకూలిన ఘటనతో నీటమునిగింది. ఈ పనులు మళ్లీ మొదలవ్వాలంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం పూర్తిగా తగ్గాల్సి ఉంటుందని, దాదాపు ఫిబ్రవరి వరకు పనులు చేపట్టడం కష్టమేనని తెలుస్తోంది. అయితే సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీ, ఇంజనీర్లు మాత్రం రెండు నెలల్లో పనులు పునః ప్రారంభిస్తామని చెబుతున్నారు. తాజాగా ఆగస్టు 1న జరిగిన ప్రమాదంలో సుంకిశాల ప్రాజెక్టులో రెండో పంపుహౌస్ రిటైనింగ్ వాల్ కూలి న ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. కానీ గోడ కూలిపోవడంతోపాటు, దాంట్లో ఉన్న యంత్రాలు, పంపులు నీటమునిగాయి. నాగార్జునసాగర్‌లో నీటిమట్టం తగ్గితే తప్ప ఈ పంపుహౌస్‌లోకి వచ్చేనీటిని ఆపలేరు. ఇంజనీర్లు పేర్కొంటున్న ప్రకారం.. ఇక్కడ ప్రతిపాదించిన మూడు టన్నెళ్లలో మిడ్‌టన్నెల్ పనులు పూర్తి చేసేందుకు పనులు చేపట్టారు. దీంట్లో భాగంగా సంప్ వైపు టన్నెల్ పై గేటు ఏర్పాటు చేశారు. రిజర్వాయర్ వైపు మట్టిని తొలిచారు. అదే సమయంలో రక్షణగోడల నడుమ టై బీమ్ అనుసంధాన పనులు, మధ్య టన్నెల్ కోసం గేట్ బిగింపు పనులు కొనసాగిస్తున్న క్రమంలోనే ఆ పనులు పూర్తి కాకముందే రిజర్వాయర్‌కు భారీగా వరద ప్రవాహం రావడంతో టన్నెల్‌లోకి వరద ఉధృతి వచ్చింది. దీంతో టన్నెల్ గేటు కొట్టుకుపోవడమే కాకుండా, దానికి అనుసంధానమైన సైడ్‌వాల్ (రక్షణగోడ) కూలిపోయింది. రిజర్వాయర్ సంప్ పూర్తిస్థాయిలో నీటితో నిండిపోయింది. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం తప్పింది. అయితే ఈ ప్రమాదంతో సుమారు రూ.20కోట్ల వరకు ఆస్తినష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రూ.20కోట్ల విలువైన పనులు మళ్లీ చేపట్టాల్సి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాద నష్టం పూర్తిగా కాంట్రాక్ట్ సంస్థే భరిస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

కమీషన్ల కోసమే ప్రాజెక్ట్ నిర్మాణం

ఏఎమ్మార్పీ అక్కంపల్లి రిజర్వాయర్ నుంచే హైదరాబాద్‌కు సరిపడా మంచినీరు సరఫ రా అవుతుందని, సుంకిశాల ప్రాజెక్టును గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే చేపట్టిందని మంత్రులు, కాంగ్రెస్‌నేతలు విమర్శిస్తున్నారు. శుక్రవారం ప్రాజెక్టును సందర్శించిన సమయంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. తాను ఈపథకం చేపట్టిన సమయంలోనే ఇది అనవసరమని అప్పటి ప్రభుత్వానికి సూచించానని, సాంకేతికంగానూ ఇది సరైన డిజైన్ కాదని సుఖేందర్‌రెడ్డి స్పష్టంచేయడం గమనార్హం. ఎన్నికలకోసం హడావిడిగా పనులు చేయించి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని మంత్రులు, చైర్మన్ ప్రశ్నించారు. ఇదే అంశంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం, అధికారులు చెప్పినట్లు వినకుండా ఆగమాగంగా గేట్లు పెట్టాలని ఒత్తిడి చేయడం వల్లే ప్రమాదం జరిగిందని విమర్శించారు. మొత్తంగా మొదటినుంచి వివాదాలతో ఉన్న ఈ ప్రాజెక్టు తాజాగా గోడకూలిన ప్రమాదంతో మరోసారి రాజకీయ దుమారానికి కారణమైంది. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తే, సుంకిశాల ప్రాజెక్టు అవసరమే లేదని, గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఎస్‌ఎల్‌బీసీ సొరంగంపై కనీస దృష్టి పెట్టలేదని, సుంకిశాలకు వెచ్చించిన సొమ్ము ఎస్‌ఎల్‌బీసీకి కేటాయించినట్లయితే ఇటు నల్లగొండ కు సాగు, తాగునీటితోపాటు, ఏఎమ్మార్పీ ద్వారా హైదరాబాద్ కు తాగునీటికి ఢోకాలేకుండా పోయేదని కేసీఆర్ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై చూపిన వివక్షవల్లే ఈ దుస్థితి తలెత్తిందని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు విమర్శిస్తున్నారు.



ప్రాజెక్ట్ వద్ద మంత్రి ఉత్తమ్, శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



జిల్లాకేంద్రంలోని వీటి కాలనీ పార్కులో మొక్కను నాటుతున్న సీడీఎంఏ గౌతం

రామగిరి, ఆగస్టు 9: నల్లగొండ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అ డ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) అధికారి గౌతమ్ అన్నా రు. పట్టణంలోని వీటీ కాలనీలో గల పార్కులో శుక్రవారం ఆయన మొక్కలు నాటి మాటాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ విధిగా ఒక్క మొక్కనైనా నాటాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ అధికారులకు సూచించా రు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ వంటి విషజ్వరా లు వస్తాయన్నారు. అనంతరం పట్టణంలోని కుక్కల నియంత్రణ కేంద్రం, డం పింగ్ యార్డ్, దేవరకొండ, హైదరాబాద్ రోడ్లలో శానిటేషన్, అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ ఇదే విధంగా కొనసాగించాలని మునిసిపల్ కమిషనర్‌ను అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్‌అహ్మద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రా ములు, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

వినియోగదారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తే చర్యలు

డీఎస్‌వో వెంకటేశ్వర్లు



నల్లగొండలో చౌకధరల దుకాణాన్ని తనిఖీ చేసేందుకు వచ్చిన టాస్క్‌ఫోర్స్ బృందం

నల్లగొండ టౌన్, ఆగస్టు 9: చౌక ధరల దుకాణదారులు ఎవరైనా, వినియోగదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే వారి గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అదే విధంగా కార్డుదారులు కూడా విధిగా బియ్యం తీసుకపోవాలని, ఎవరికైనా విక్రయిస్తే వారి కార్డులను రద్దు చేస్తామన్నారు. ఈ మేరకు శనివారం నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, హైదరాబాద్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్ టీం సంయుక్తంగా ఐదు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని సుమారు 40 ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ కూడా విధిగా సమయపాలన పాటించాలన్నారు. లేదంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు లింగస్వామి, దీపక్, జావిద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ టాస్‌ఫోర్స్ టీం సభ్యులు అంజయ్య, చారి, పాషా పాల్గొన్నారు.

గుర్రంపోడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొప్పోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాలలోని రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, మండల విద్యాధికారి తరి రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలున్న గ్రామాల్లో సర్వే

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం



దరఖాస్తులను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 9: పైలట్ ప్రాజెక్టులో భాగంగా పెండింగ్ భూసమస్యలు అత్యధికంగా ఉన్న రెవెన్యూ గ్రామాల్లో భూసర్వే నిర్వహిస్తున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం రైతులను దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేయర్లు జీపీఎస్‌తో నిర్దేశించిన గ్రామాల్లో రైతుల పొలాల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. తద్వారా అర్హులైన వారి జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో నోటీస్ బోర్డులో అందుబాటులోకి తెస్తున్నామన్నారు. నెల్లికల్ గ్రామంలో సర్వే నెం.425లో సర్వే పూర్తయిందని, నేడు సర్వే నెం.299లో సర్వే నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా తునికినూతలలో సర్వే నెం.45, చింతలపాలెంలో సర్వే నెం.158, 162లలో సర్వే కొనసాగుతుందన్నారు. జమ్మనకోట రెవెన్యూ పరిధిలో సర్వే నెం.24, 28లలో ఫారెస్ట్, ప్రభుత్వ భూముల సరిహద్దులను నిర్ధారించేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు.

శ్రీహరిద్రాగౌరి దేవిగా అమ్మవారు



శ్రావణమాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం నేరడలోని శ్రీమహమ్మాయి శాంభవీదేవి ఆలయంలో మొదటి శుక్రవారం రోజున అమ్మవారు శ్రీహరిద్రాగౌరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జామునుంచే ఆలయానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
- చిట్యాల రూరల్

యాంత్రీకరణ రాయితీ అందేనా?



» గత ఏడేళ్లుగా వరి విత్తనాలు, యాంత్రీకరణకు రాయితీలు నిల్
» బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో యాంత్రీకరణ పథకంలో అక్రమాలు
» రైతులపై పడుతున్న ఆర్థికభారం

నల్లగొండ, ఆగస్టు 9: వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించి రైతులను ఆర్థికంగా నిలబెట్టాల్సిన ప్రభుత్వాలు, ఆవైపుగా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏడేళ్లపాటు రాయితీలను పక్కనబెట్టింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా వ్యవసాయ రంగానికి సంబంధించి యాంత్రీకరణకు సంబంధించిన పరికరాలతోపాటు వరి విత్తనాలను సబ్సిడీపై అందజేస్తుందా? లేదా? అన్న సందేహంలో రైతులు ఉన్నారు. అయితే బడ్జెట్‌లో మాత్రం కేవలం రైతుబీమా, రైతు భరోసా రుణమాఫీకి సంబంధించిన అంశాలు మాత్రమే ఉన్నాయి. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న ఉద్యాన పంటలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.3కోట్ల వరకు రైతులకు రాయితీలు ఇచ్చింది. అయితే ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి వరి విత్తనాలు, యాంత్రీకరణ పరికరాలను మాత్రం పట్టించుకోలేదు. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రెండేళ్లపాటు మాత్రం వ్యవసాయ యాంత్రీకరణకోసం పరికరాలను రాయితీపై ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏటా రూ.50కోట్ల చొప్పున రెండేళ్లపాటు రూ.100 కోట్ల వరకు కేటాయించారు. ఆ తర్వాత ఏడేళ్లపాటు పథకం గురించి అప్పటి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులుపడ్డారు.

అప్పట్లో యాంత్రీకరణ పథకంలో అక్రమాల వెల్లువ

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రెండేళ్లపాటు యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసిన సమయంలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా ఆ పార్టీకి చెందిన రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడంతోపాటు ఎమ్మెల్యేల సిఫారసు లేఖల వల్ల ఆ పార్టీ కార్యకర్తలకే యాంత్రీకరణ పథకం దక్కిందన్న విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సబ్సిడీపై ట్రాక్టర్లను అనర్హులకు ఇవ్వడంతో పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. పలుమార్లు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు, స్టాండింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఆ పార్టీకి చెందిన నాయకుల మధ్యే విమర్శలు, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వం సైతం పునరాలోచన చేయడంతోపాటు నిధుల కొరతతో ఆ స్కీంను పక్కనబెట్టింది. ఈ నేపథ్యంలో అసలు వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలంటేనే కష్టతరంగా మారింది. ట్రాక్టర్లతోపాటు గడ్డి కట్టలు కట్టే యంత్రాలు కల్టివేటర్లు, పొలాన్ని దమ్ముచేసే వీల్స్, బుడదను చదును చేసే రోటో వేటర్లు, వరినాట్లు వేసే యంత్రాలు సబ్సిడీపై రాకుండా పోయాయి.

వరి విత్తనాల సబ్సిడీ హుళక్కే

విత్తన కొనుగోలు భారం రైతులకు భారంగా ఉన్నా, గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం సబ్సిడీపై ఎలాంటి ఆలోచన చేయలేదు. ప్రధానంగా వరి విత్తనాలు కిలోకు రూ.5చొప్పున సబ్సిడీపై ఇవ్వాల్సి ఉంది. వరి విత్తనాలు కూడా సబ్సిడీపై ఏడేళ్లు ఇవ్వలేదు. బీపీటీ, సాంబమసూరి జేజీఎల్, ఐఆర్64, హంస, సురేఖ, ఎంటీయూ, 1010జీఆర్, 11ఎస్‌ఎల్‌ఆర్ వంటి రకాలకు సబ్సిడీపై ఇవ్వాల్సి ఉన్నా ప్రభుత్వం సబ్సిడీని ఇవ్వడంలేదు. కేవలం ఏ-గ్రేడు రకం ధాన్యానికి క్వింటాకు రూ.2203, సాధారణ రకానికి మద్దతు ధర రూ.2,183ను ప్రకటించారు. అయితే ఈ వానాకాల సీజన్‌నుంచి సన్నరకానికి మాత్రమే రూ.500 చొప్పున క్వింటాకు చెల్లిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అటు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు, వరి విత్తనాలకు సబ్సిడీ నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో ఆర్థికభారం తప్పడం లేదని రైతాంగం వాపోతుంది. వ్యవసాయ అనుబంధ సంఘమైనా ఉద్యాన పంటలకు సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వం వరి, యాంత్రీకరణ పరికరాలకు సబ్సిడీ అందజేసినట్లయితే చిన్న, సన్నకారు రైతులు ఆర్థికంగా గట్టెక్కే అవకాశాలుంటాయి. లేదంటే వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులు కరువై తిరిగి వ్యవసాయరంగంపై నీలినీడలు అలుముకునే అవకాశాలున్నాయి.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే అమలు చేస్తాం

వరి విత్తనాల సబ్సిడీతోపాటు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పథకం అమలు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే జిల్లాలో అమలు చేస్తాం. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఆ పథకంపై ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ప్రభుత్వం నుంచి నిధులతో పాటు మార్గదర్శకాలు వచ్చిన వెంటనే అమలుకు చర్యలు తీసుకుంటాం.
- పి.శ్రవణ్ కుమార్, జేడీఏ, నల్లగొండ

వ్యవసాయ యాంత్రీకరణ పథకం మూలంగా సన్న, చిన్నకారు రైతులకు ఎంతగానో ఉపయోగం ఉండేది. ఆధునిక వ్యవసాయ పద్ధతులవల్ల సాగులో ఖర్చులు తగ్గించడంతోపాటు కూలీల కొరతను కూడా అధిగమించే అవకాశాలు ఉన్నప్పటికీ అనేక కారణాలతో యాంత్రీకరణ పథకం అటకెక్కింది.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి

» నిర్లక్ష్యం చేస్తే ప్రజా పోరాటాలకు సిద్ధం » మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



జిల్లాకేంద్రంలో సదస్సులో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి


నల్లగొండ రూరల్, ఆగస్టు 9: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదింపజేయాలని శుక్రవారం జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015లో పథకం ప్రారంభమైతే నేటి వరకు కనీసం డీపీఆర్ ఆమోదించలేదని, పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదన్నారు. 27 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉన్నా, ఆ విషయంలో కూడా ఎలాంటి ప్రతిపాదన సిద్ధం కాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా సమస్య పరిష్కరించేందుకు ముందుకు రావాలన్నారు. జిల్లా మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 500గ్రామాలకు తాగునీరు, 3.50లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు లబ్ధి పొందుతాయన్నారు. డీపీఆర్ ఆమోదంపై నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని, రైతులను, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేయించే వరకూ ప్రభుత్వాన్ని నిద్ర పోనిచ్చేది లేదన్నారు.

ఫ్లోరైడ్ నివారణకు డిండి పూర్తి చేయాలి

జిల్లాలో ఫ్లోరైడ్ నివారణకు డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం ఎందుకు పెండింగ్‌లో ఉందో జిల్లా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమే ఈ సదస్సు ఉద్దేశమన్నారు. దేశంలోనే ఫ్లోరైడ్ ప్రాంతంగా గుర్తింపు పొందిన మునుగోడు నుంచి ఫ్లోరైడ్ పోవాలంటే డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలన్నారు. సింగరాయపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, శివన్నగూడెం తదితర ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. ఎస్‌ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. సదస్సులో బొంతల చంద్రారెడ్డి, నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, సీహెచ్ లక్ష్మీనారాయణ, దోనూరు నర్సిరెడ్డి, దొడ యాదిరెడ్డి, మహ్మద్ సలీం, కంబాలపల్లి ఆనంద్, నల్లా వెంకటయ్య, నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, శంకరయ్య, నగేష్ పాల్గొన్నారు.

ALL TIME CLASSIC MOVIE

నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.30
అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45	రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 6.00,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,10.00,11.15,1.20,5.15,7.10,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.25,4.30,7.20,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,12.30,4.00,7.30,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.00,10.00,10.15,12.05,3.30,4.00,6.55,7.05,10.20,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.05,12.35,3.55,7.15,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,12.30,4.00,7.30,10.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.35,10.45,12.50,1.55,	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.00,1.20,4.10,7.35,10.30	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30
	ఏషియన్ రాధిక - కాప్రా	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35,11.10

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15am	NOX1 నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
NOX1 జీఎస్ఎమ్ - మలక్‌పేట 11.10am	కె.పి.సినిమాస్ - చందానగర్ 10.30am
PVR ఎస్2 - వరంగల్ 4.40pm	PVR వేణుమాల్ - నిజామాబాద్ 5.20pm

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70 - కేసరి 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am	NOX1 అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
NOX1 జీఎస్ఎమ్ - మలక్‌పేట 5.10pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am
NOX1 నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40pm	సినిమాస్ - చందానగర్ 1.10pm

ONE MEDIA THRO GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 2.15.6.15.9.15	శ్రీలక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్ 11.15,6.15	లక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జీఎస్ఎమ్ - మలక్‌పేట 1.55,10.20	4.20,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,7.50	1.20,7.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,7.40	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,7.30	1.30,7.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.45,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.55,4.55	4.20,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15,8.00	4.35,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,7.30
PVR 5.00,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 5.10,10.50	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.40pm

స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి: నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని డిప్లొమా కోర్సుల్లో ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఈ నెల 8 నుంచి 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నరసింహారావు తెలిపారు. పాలీసెట్‌లో అర్హత సాధించిన వారు, దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు 12వ తేదీన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.



ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45am	NOX1 జీఎస్ఎమ్ - మలక్‌పేట 7.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.45pm	NOX1 నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.45pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.45am	NOX1 అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 12.10pm	NOX1 ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.45pm

PVR ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	సినిమాస్ - ఆర్మూర్

SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (రేపటి నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30	తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 12.15pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.15pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.15pm	సినిమాస్ - బాలానగర్ 9.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.55pm	సినిమాస్ - చందానగర్ 7.00pm
NOX1 జీఎస్ఎమ్ - మలక్‌పేట 2.45pm	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
NOX1 అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.15pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 7.00pm
డీపీపీఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల

Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	జీఎస్ఎమ్ - మలక్‌పేట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డీపీపీఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట

ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ రాధిక - కాప్రా	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,6.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00	ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,5.55	డీపీపీఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.55
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.50,7.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.40,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.05,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,4.40,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 5.15,10.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.25,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 11.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.40pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15,7.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 3.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm

UNANIMOUS EPIC BLOCKBUSTER

విజయవంతమైన 7వ వారం

తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-,70/-, 50/-, టికెట్ రేట్స్ మల్టీప్లెక్స్: 110/-, 150/-.
ఎ.ఎం.బి. 150/-, ఏషియన్ సత్యం - 150/-.



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.40,5.20,10.30	ఎం.పి మాల్ - కాచిగూడ 10.00pm
	జీఎస్ఎమ్ - మలక్‌పేట 9.50pm
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.15,1.10,7.30,10.25	నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.05pm
	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 7.05pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35,7.20	సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 12.45,7.15	ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.20pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,4.15,7.15	సినిమాస్ - బాలానగర్ 4.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,7.10	సినిమాస్ - చందానగర్ 4.20pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50,7.10	సినీటౌన్ - మియాపూర్ 1.00pm

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	సెన్సేషన్‌సస్పెన్స్ - ఖైరతాబాద్	స్వప్న 35 ఎ/సి - కాటెదాన్	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్	రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	సంపూర్ణ 70 - వనస్థలిపురం	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	ఘబింగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అకడమిక్ డీఎంఈ రాజీనామా!

- ఆ పోస్టు తనకొద్దంటూ సర్కారుకు శివరాంప్రసాద్ లేఖ
- కొత్త వైద్య కళాశాలలకు అనుమతులు తేవాల్సిందేనని ఉన్నతాధికారుల ఒత్తిడి!
- అది భరించలేకనే తప్పుకొన్న శివరాం?

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడు డాక్టర్ శివరాంప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. తనను ఆ పోస్టు నుంచి తప్పించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. తాను అకడమిక్ డీఎంఈగా విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నానని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. వైద్యవిద్య సంచాలకుల పరిధిలో జరిగిన సాధారణ బదిలీల కంటే ముందే ఆయన సర్కారుకు రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొద్ది రోజులుగా ఆయన డీఎంఈ కార్యాలయానికి కూడా రావడం లేదు. వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడిగా తీవ్రమైన పనిభారం, ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేకనే ఆ పోస్టు నుంచి తప్పుకొన్నారని శివరాంప్రసాద్ సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్తగా 8 వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ప్రవేశాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, అధ్యాపకులు, సౌకర్యాల లేమి కారణంగా 8 కాలేజీలకు జాతీయ వైద్య మండలి అనుమతి ఇవ్వలేదు. దీనిపై డీఎంఈ కార్యాలయం అప్పీలుకు వెళ్లగా.. నాలుగింటికి అనుమతులు వచ్చాయి. మరో నాలుగు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాగైనా సరే వాటికి అనుమతులు తీసుకురావాల్సిందేనని ఉన్నతాధికారులు డీఎంఈ కార్యాలయంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అది భరించలేకనే ఆయన అకడమిక్ డీఎంఈ పదవి నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది.

ప్రాణం తీసిన ఇన్‌స్టా స్నేహం

- ప్రేమ పేరిట యువకుడి వేధింపులు.. బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య


తేజస్విని (ఫైల్)

గుమ్మడిదల, ఆగస్టు 9: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తితో చేసిన స్నేహం ఓ యువతి ప్రాణాలు తీసింది. ప్రేమ పేరుతో ఆ యువకుడి వేధింపులు భరించలేక ఓ బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తమ ఇంటి భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన రాజు, సోనీ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె తేజస్విని(20) ఉన్నారు. బీఫార్మసీ సెకండియర్ చదువుతున్న తేజస్వినికి అదే గ్రామానికి చెందిన శ్రీహరి కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. కొద్ది రోజుల తర్వాత తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని శ్రీహరి వేధించడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై తేజస్విని కుటుంబసభ్యులను కూడా బెదిరించాడు. దీంతో తేజస్విని ఇంట్లో నాలుగు రోజుల క్రితం కూడా గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీహరి వేధింపులు తాళలేకపోయిన తేజస్విని గురువారం రాత్రి తమ ఇంటి భవనం మూడో అంతస్తు నుంచి దూకేసింది. రక్తపుమడుగులో పడి ఉన్న తేజస్వినిని కుటుంబసభ్యులు హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించింది.

పీర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం

పీర్జాదిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఖాతాలోకి మరో మునిసిపల్ కార్పొరేషన్ చేరింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం నగర పాలక మండలి సమావేశం జరిగింది. మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా.. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 21 మంది ఓటు వేశారు. దీంతో మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లుగా ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మేయర్ ఎన్నికకు తేదీ ఖరారు అయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు కొనసాగిన అరాచక పాలనకు తెరపడిందని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్‌సింగ్‌ను తమ మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు.

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత
- తెల్లవారుజామున ఆస్పత్రికి తరలింపు
- ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- టీచర్ల నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 9: అర్ధరాత్రి అస్వస్థతకు గురైన ఇద్దరు గురుకుల విద్యార్థులను తెల్లవారుజామున ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి ఒకరు మృతి చెందగా.. మరొకరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎలమాడల అనిరుధ్ (11), జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన మొండి మోక్షిత్ గురుకులంలో ఆరోతరగతి చదువుతున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి నిద్రపోయారు. అయితే అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పీఈటీ వెళ్లగా.. కడుపు నొప్పిగా ఉందని అనిరుధ్, మోక్షిత్‌లు తెలిపారు. దీంతో వెంటనే కేర్‌టేకర్‌లు, అనిరుధ్ తల్లికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి వారిని కోరుట్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అనంతరం విషమంగా ఉందని తెలపడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ఆస్పతికి తీసుకెళ్లారు. అప్పటికే విషయం తెలిసి వైద్యుడు కూడా అయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.. విద్యార్థులు పాము కాటుకు గురై ఉండవచ్చని అందుకు తగిన వైద్యం చేయాలని ఆర్మూర్‌లో వైద్యులకు సూచించారు. అక్కడ వైద్యం అందించి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అనిరుధ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోక్షిత్ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో చికిత్స అందిస్తున్నారు. ఇటు పాఠశాలలో ప్రార్థనా సమయంలోనే ఆరో తరగతి చదువుతున్న హేమంత్ అనే మరో విద్యార్థి కూడా కళ్లు తిరుగుతున్నాయని కింద పడిపోయాడు. గమనించిన ఉపాధ్యాయులు మెట్‌పల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, 2 వారాల క్రితం ముగ్గురు విద్యార్థులు ఇదే విధంగా అస్వస్థతకు గురయ్యారు. వీరిలో చికిత్స అనంతరం ఇద్దరు కోలుకోగా.. 8వ తరగతి చదివే ఆర్.గణాదిత్య (13) మృతి చెందాడు. అయితే వీరు పాము కాటుకు గురైనట్లు సమాచారం.


అనిరుధ్ (ఫైల్)

ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం..

విద్యార్థి అనిరుధ్ మృతి విషయం తెలిసి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థి మృతికి కారణాలేంటని అక్కడి ఉపాధ్యాయులు ప్రశ్నించారు. అయితే తమకేం తెలియదని వారు సమాధానం చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, విద్యార్థుల వరుస మరణాలకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో వసతులు సరిగా లేవని.. తమ పిల్లల భద్రత మాటేంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పూడికతీతతో పూర్వస్థితి

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడిక తీయాలి

- వచ్చే ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం
- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- 14లోగా ప్రతిపాదనలు అందించాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం


ప్రాజెక్టుల్లో పూడికతీతపై సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడికతీత పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ప్రాజెక్టుల రక్షణలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ఉండరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టులకు ఏటా వచ్చే భారీ వరదతోపాటు పూడిక కూడా వచ్చి చేరుతోందని తెలిపింది. దీంతో ప్రాజెక్టుల సామర్థ్యం తగ్గుతున్నందున.. పూడికతీతతో పూర్వస్థితిని పునరుద్ధరించాలని సూచించింది. శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. పూడికతీతకు ఏయే చర్యలు తీసుకోవచ్చనే దానిపై నీటిపారుదల, మైనింగ్ శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి, 14లోగా అందించాలని మంత్రివర్గం ఆదేశించింది. పూడిక వల్ల డ్యామ్ సేఫ్టీ సమస్యలు తలెత్తడంతోపాటు ఆయకట్టు తగ్గిపోతోందని, తాగునీటి అవసరాలపైనా దీని ప్రభావం పడుతుందని మంత్రులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో పూడికతీతకు పర్యావరణ అనుమతి అవసరంలేదని కేంద్రం చెప్పినందున..దానికనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. పూడికలో ఇసుక ఉంటే నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవాలని, సారవంతమైన మట్టి ఉంటే రైతాంగానికి ఉచితంగా అందించాలని సూచించారు. పూడికను రైతులే స్వయంగా తీసుకెళ్లేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

35 టీఎంసీల నిల్వను కోల్పోయాయి!

మహారాష్ట్ర, రాజస్థాన్‌లో వాణిజ్య అవసరాలకు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టుల్లోని పూడికను వినియోగించుకుంటున్నారని అధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. యంత్రాల సహాయంతో డ్రెడ్జింగ్ చేస్తూ పూడిక తీస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు (ఎన్‌హెచ్‌పీ) కింద 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు 35 టీఎంసీల నిల్వను కోల్పోయినట్లు తేలిందని నివేదించారు. ఏటా పూడిక తీతకు టెండర్లు పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. ఇసుక తరలింపుతో ట్యాక్స్, సెస్, జీఎస్టీ, ఇతర రాయల్టీలతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. పూడిక వల్ల జలాశయాలు ఏటా 0-5 శాతం నిల్వలను కోల్పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 25 ఏళ్లకు పైగా నిండిన జలాశయాలున్నాయని, ప్రయోగాత్మకంగా కొన్నింట్లో పూడికతీత చేపట్టి.. ఆ తరువాత మొత్తం 159 జలాశయాల్లో అమలు చేస్తే ప్రయోజనం ఉంటుందని వివరించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను మింగుతున్న పూడిక

ఏటా వరదల సమయంలో జలాశయాల్లోకి నీటితోపాటు పూడిక వచ్చిచేరుతుండడంతో ప్రాజెక్టుల సామర్థ్యం ఏయేటికాయేడు తగ్గిపోతోంది. ఈ పూడిక.. ప్రాజెక్టుల ఆయుష్షును కూడా తగ్గిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్‌ను 1923లో అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించగా... ఈ ప్రాజెక్టు 1967 నాటికే 52.10 శాతం సామర్థ్యం కోల్పోయింది. అప్పట్లో నిజాంసాగర్‌కు ఎగువన ప్రాజెక్టులే లేకపోవడంతో వచ్చే వరద పూడికతో సహా జలాశయంలో చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యం సగానికి పైగా తగ్గింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2016లో నిర్మించిన ర్యాలివాగు సామర్థ్యం 43.30 శాతం మేర తగ్గింది. శ్రీశైలం ప్రాజెక్టు 1976లో అందుబాటులోకి రాగా... 45 ఏళ్లలో పూడిక కారణంగా 29.96 శాతం మేర నీటినిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇక నాగార్జునసాగర్ 23.52 శాతం నిల్వ సామర్థ్యం తగ్గింది. మొత్తంగా రాష్ట్రంలో 929 టీఎంసీల సామర్థ్యం కలిగిన 159 భారీ రిజర్వాయర్లు ఉండగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించారు. ఇందులో ఈ ప్రాజెక్టుల సామర్థ్యం 35 టీఎంసీల మేర కోల్పోయిందని గుర్తించారు. ప్రాజెక్టుల్లో పూడిక చేరకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నదీ తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా మొక్కల పెంపకం వంటి చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ నిపుణులు సూచిస్తున్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వాటిని పూడిక మింగుతోంది. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) మార్గదర్శకాల ప్రకారం ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నిర్మించాలంటే భూసేకరణ, నిర్మాణ ఖర్చులు కలిపి రూ.162 కోట్లు అవుతాయని లెక్క ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలో ఎన్‌హెచ్‌పీ కింద అధ్యయనం చేసిన జలాశయాలు రూ.5670 కోట్ల మేర నష్టపోయాయి.

నిర్మల్ వాసి ఆడు జీవితం

- సౌదీలో ఒంటెల కాపరిగా నామ్‌దేవ్
- రక్షించాలంటూ సెల్ఫీ వీడియో
- టీజీఎండీసీ చైర్మన్ అనిల్ ట్వీట్‌తో భారత ఎంబసీ స్పందన
- నామ్‌దేవ్ ఆచూకీ గుర్తించిన అధికారులు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

దళారుల మాటలు నమ్మి భారత్ నుంచి సౌదీ అరేబియా వెళ్లి ఎడారిలో ఒంటెల కాపరిగా పని చేసే ఓ వ్యక్తి దుర్భర జీవితం ఇతివృత్తంగా ఇటీవల ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు చెందిన రాథోడ్ నామ్‌దేవ్(51) అనే వ్యక్తి ఆ సినిమాలో మాదిరిగా సౌదీ ఎడారిలో దుర్భర జీవితం గడుపుతున్నాడు. ఈ కష్టాల నుంచి రక్షించండి అని వేడుకుంటూ నామ్‌దేవ్ ఇటీవల సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో పెట్టడంతో ఈ విషయం బయటికొచ్చింది. నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు స్పందన రావడంతో అతను స్వదేశానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీజీఎండీసీ) చైర్మన్ ఈరవత్రి అనిల్ స్పందించారు. నామ్‌దేవ్‌ను సురక్షితంగా స్వదేశానికి చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి, కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులను ఎక్స్(ట్విటర్) ద్వారా కోరారు. దీంతో కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులు నామ్‌దేవ్‌ను సంప్రదించారు. కువైత్ సరిహద్దులోని సౌదీ అరేబియా ఎడారిలో నామ్‌దేవ్ ఉన్నట్టు గుర్తించారు. చాలా కాలంగా గల్ఫ్‌లో ఉంటున్న నామ్‌దేవ్‌ను అతని యజమాని పది నెలల క్రితం సౌదీలోని ఒంటెల క్షేత్రానికి తరలించినట్టు తెలిసింది. కాగా, సౌదీ, కువైత్‌లోని ప్రవాసీయులు నామ్‌దేవ్‌ను సంప్రదించేందుకు యత్నించగా అతని ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉంది. నామ్ దేవ్‌ను ఏ విధంగా స్వదేశానికి పంపిస్తారో తెలియాల్సి ఉంది.

'రుణమాఫీ'లో సహకార

సంఘాల చేతివాటం?

● నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో రెండు సొసైటీల్లో వెలుగులోకి

నల్లగొండ, ఆగస్టు 9 : ఇప్పటికే రెండు దశలలో అమలుచేసిన పంటల రుణమాఫీకి సంబంధించి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని రెండు ప్రాథమిక సహకార సంఘాల(పీఏసీఎస్)లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆయా సంఘాల్లో చేతివాటం ప్రదర్శించినట్లు ఆ శాఖ అధికారులతో పాటు డీసీసీబీ అధికారులు గుర్తించారు. ఆయా సొసైటీల్లో కార్యదర్శుల పాత్రపై విచారణ నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మరిన్ని సొసైటీల్లో అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు ఆయా సొసైటీల కార్యదర్శులకు సంజాయిషీ నోటీసులను జారీ చేసి వాటి నుంచి వివరణ తీసుకోనున్నారు. అక్రమాలుగా తేలితే చర్యలు తీసుకోనున్నారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2018 డిసెంబరు 12వ తేదీతో పాటు 2023 డిసెంబరు 9వ తేదీ మధ్యకాలంలో రుణాలు పొందిన, రెన్యూవల్ చేయించుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుంది. కానీ ఆ రెండు సొసైటీల్లో ప్రభుత్వం నిర్ధేశించిన కాలంలో రుణాలు మంజూరు కానీ, రెన్యూవల్ కానీ జరగలేదని తెలుస్తోంది. అయినప్పటికీ ఆయా సొసైటీల కార్యదర్శులు రైతుల రుణాలు తీసుకున్నట్లుగా ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని ఓ మండల కేంద్రంలోని పీఏసీఎస్‌కు చెందిన కార్యదర్శి ఇప్పటికే సస్పెండ్‌కు గురైనట్లు తెలిసింది. రుణమాఫీకి సంబంధించి రిపోర్టు పంపడం కోసం ఓ ఉద్యోగికి బాధ్యతలు అప్పగిస్తే అతను రిపోర్టు ఆలస్యంగా పంపాడా అనర్హుల లిస్టు పంపాడా అన్న దానిపై సందేహాలు రావడంతో అధికార యంత్రాంగం విచారణ జరిపినట్లు వినికిడి. సహకార అధికారులు మాత్రం ఆ సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని డేటా ఆలస్యంగా పంపారని పేర్కొంటున్నారు. ఇక సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని ఓ సొసైటీలో సైతం పెద్దఎత్తున అక్రమాలు జరగడంతో ఫైళ్లను స్వాధీనం చేసుకొని విచారణ నిర్వహిస్తున్నారు. రుణమాఫీ విషయంలో అసలు, వడ్డీని తప్పుగా లెక్కించి తప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని సొసైటీలో అక్రమాలు జరిగిన విషయంపై నల్లగొండ డీసీవో కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆయా సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరుగలేదన్నారు. రైతుల డేటా ఆలస్యంగా పంపారే తప్ప ఎలాంటి అవినీతి చోటుచేసుకోలేదన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలోని కోదాడ మండలం ఓ సొసైటీలో రుణమాఫీ విషయంలో అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో ఆ జిల్లాకు చెందిన సహకార శాఖ అధికారులు విచారణ నిర్వహిస్తున్నారని డీసీసీబీ సీఈవో శంకర్‌రావు వివరణ ఇచ్చారు.

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ


అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఆగస్టు 9: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమ శాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకస్వాములు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్టింపజేసి, మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్థిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీ హోమం శైవాగమ పద్ధతిలో చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.13,54,435ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. కాగా నాగుల పంచమి పర్వదినాన మొదటి ఘాట్‌రోడ్డు వెంట ఉన్న పుట్ట వద్ద పుట్టలో పాలు పోసి, పసుపు, కుంకుమతో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కొండపైన స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

సాగర్‌కు కొనసాగుతున్న వరద

నాగార్జునసాగర్, ఆగస్టు 9 : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ఉధృతి శుక్రవారం కూడా కొనసాగింది. దీంతో శుక్రవారం కూడా 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తూనే ఉన్నారు. సాగర్ జలాశయానికి ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లు, కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రం నుంచి 4,13,660 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590(312.5050టీఎంసీలు)అడుగులు కాగా శుక్రవారం సాయంత్రానికి 587.70అడుగులుగా (305.9222టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,680 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 8,541 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,151 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కులు, 26క్రస్ట్‌గేట్ల నుంచి 2,57,918 క్యూసెక్కులు మొత్తంగా 3,06,090 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


పులిచింతల ప్రాజెక్టు గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న కృష్ణమ్మ

పర్యాటకుల సందడి

సాగర్ 26క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ అందాలను తిలకించడానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్‌కు తరలివస్తున్నారు. ఐదు రోజులుగా సాగర్‌కు పర్యాటకుల రాక కొనసాగుతూనే ఉంది. దీంతో ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారిలో, కొత్త వంతెన వద్ద పర్యాటకుల రద్దీ అధికంగా ఉంది. అంతే కాకుండా సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనుపు, ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ నెలకొంది.

టెయిల్‌పాండ్ వద్ద..

దామరచర్ల: నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలకేంద్రం సమీపంలోని టెయిల్‌పాండ్‌కు ఎగువ నాగార్జునసాగర్ నుంచి పెద్దఎత్తున వరద కొనసాగుతోంది. దీంతో శుక్రవారం దిగువకు నీటివిడుదల కొనసాగించారు. సాగర్ నుంచి 3.63లక్షల క్యూసెక్కుల నీరు వస్తున్న నేపథ్యంలో టెయిల్‌పాండ్ 11గేట్లను 4.5మీటర్ల మేర ఎత్తి దిగువకు 2,53,880 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో ఆధారంగా నీటి విడుదలను కొనసాగిస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ జైపాల్ తెలిపారు.

పులిచింతలలోనూ..

మేళ్లచెర్వు : ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నిలకడగా కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175అడుగులు (45.77టీఎంసీలు) కాగా శుక్రవారం సాయంత్రానికి 167.78 అడుగులు (35.28టీఎంసీలు) నమోదైంది. ఎగువనుంచి 2,30,195 క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల నుంచి ద్వారా 2,30,278 క్యూసెక్కులు, జలవిద్యుత్ కేంద్రం ద్వారా 12వేల క్యూసెక్కులు మొత్తం 2,42,278 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ఎడమ వైపున ఉన్న పులిచింతల ప్రాజెక్టులోని తెలంగాణ జెన్‌కో జల విద్యుత్ కేంద్రం నుంచి నాలుగు యూనిట్ల ద్వారా 12వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ, 80 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.


సాగర్ ప్రాజెక్ట్ ఎదుట సెల్ఫీ తీసుకుంటున్న పర్యాటకులు

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి : ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలనుంచి ప్రాజెక్టుకు 289.35 క్యూసెక్కుల వరద వస్తోంది. 645అడుగుల(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యంగల ప్రాజెక్టులో శుక్రవారం సాయంత్రానికి 641.55అడుగులుగా(3.58టీఎంసీ) నమోదైంది. మరోవైపు మూసీ ఆయకట్టులో వానాకాలం పంటల సాగుకు ప్రాజెక్టు ఎడమ కాల్వకు 92.70 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో కుడి కాల్వకు నీటి విడుదల నిలిపివేయాలని రైతుల విజ్ఞప్తిమేరకు నీటి విడుదలను అధికారులు నిలిపివేశారు.

చదువుతో లోకాన్ని జయించాలి: వీరయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

మిర్యాలగూడ, ఆగస్టు 9 : దివ్యాంగులందరూ పట్టుదలతో చదివి లోకాన్ని జయించాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన రాష్ట్రంలోని ఏకైక ఇంటర్ చెవిటి, మూగ విద్యార్థుల కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాల లెక్చరర్స్, విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మౌలిక సౌకర్యాల అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం అనే ఆయుధంతో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ ఇష్టంగా చదవాలన్నారు. దివ్యాంగుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల్లో మానసిక అభివృద్ధి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టౌన్, ఆగస్టు 9 : రైల్వేశాఖ సాధారణ టికెట్ల కోసం రూపొందించిన యూటీఎస్ యాప్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కే కమలాకర్‌బాబు కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఆయన యూటీఎస్ యాప్ వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పించి, మాట్లాడారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడకుండా సాధారణ రైల్వేటికెట్లను ప్రయాణికులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ ఎన్.రాజు, టీటీఐలు సుభేష్, బాలకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాప్ వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న కమలాకర్‌బాబు

రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ డీ క్రాంతికుమార్ తెలిపిన వివరాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా భీమడోలు గ్రామానికి చెందిన కర్నాటి నాగరాజు(29) తాపీమేస్త్రి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం అతడితో పాటు మరోఇద్దరు కలిసి నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి సొంత ట్రాలీలో మొక్కజొన్న కంకులులోడ్ చేసుకొని బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి మార్గమధ్యలో గురువారం అర్ధరాత్రి భోజనం చేసేందుకు నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం శివారులోని హోటల్ వద్ద ట్రాలీబండిని ఆపారు. ఇతర అవసరాల కోసం రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు నాగరాజును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై నాగరాజు సోదరుడు కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి ...

భువనగిరి టౌన్, ఆగస్టు 9 : భువనగిరి రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం రైలు నుంచి గుర్తు జారిపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి మృతి చెందాడు. మృతుడు సుమారు 40 ఏళ్ల వయస్సు కలిగి ఒంటిపై నల్లని టీషర్ట్, నలుపు రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు చెప్పారు. మృతుడి ఆనవాళ్లు వివరాలు తెలిసిన వారు సెల్ నెంబర్లు 9848222169, 8712568454కు ఇవ్వాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్లపొదల్లో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతదేహం సమీపంలో ఓ ప్లాస్టిక్ కవర్‌లో క్రిమిసంహారక మందుడబ్బా లభ్యమైంది. వ్యక్తిగత కారణంలో సుమారు 20రోజుల కిందటే సదరు వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 55 ఏళ్లు ఉండవచ్చని, శరీరంపై తెలుపురంగు షర్టు, లైట్‌గ్రీన్ డిజైన్‌పూల లుంగి ధరించి ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. 8వ వార్డు కౌన్సిలర్ కమిలీ ఫిర్యాదు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య


నాగరాజు(ఫైల్)

మునుగోడు రూరల్, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం చొల్లేడు గ్రామంలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చోల్లేడు గ్రామానికి చెందిన వంగూరు యాదయ్య, సాయమ్మకు ముగ్గురు కుమారులు కాగా చిన్నవాడైన నాగరాజు(24) గురువారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లి రాత్రి వరకు రాలేదు. దీంతో తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. ఉదయం తమ వ్యవసాయ భూమి వద్ద వెతకడంతో క్రిమిసంహారక మందు తాగి మృతి చెందిన నాగరాజు కనిపించాడు. తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని, నాగరాజు మృతికి కారణాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



గోమాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, ఆగస్టు 9: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించారు. ఆలయంలో గణపతిపూజ, స్వస్తివాచనం, మంత్రపుష్పం, మంగళహరతి, గోపూజ, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మారగోని అంజనేయులు, సభ్యులు బుద్ద విమల, వనమా నిఖిల్‌కుమార్, గంజి వెంకటేశం, వరకాంతర నర్సిరెడ్డి, జిట్ట సాయిలు, రుద్రారపు లింగయ్య పాల్గొన్నారు

సీఎంఆర్ చెల్లింపులో అలసత్వం వద్దు



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి, ఆగస్టు 9: ప్రభుత్వానికి రైస్‌మిల్లులు సీఎంఆర్ చెల్లింపుల్లో అలసత్వం వహించవద్దని డీఎస్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లిలోని సాయి వేంకటేశ్వర పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లును శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించి 51 శా తం సీఎంఆర్‌ను పూర్తి చేశామని, 2023-24వానాకాలం సీజన్‌కు సంబంధించి 67శాతం సీఎంఆర్ పూర్తయిందని తెలిపారు. ఆయన వెంట శ్రీనివాస్‌గౌడ్ పెద్దవూర డీటీసీఎస్ ముక్తార్ అలీ, మిర్యాలగూడ ఆర్ఐ వెంకటేశ్వర్లు, రైస్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

చండూరు, ఆగస్టు 9: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలే శరణ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల అమలులో కొర్రీలు పెట్టవద్దని సూచించారు. రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే రైతు భరోసా వర్తింపజేయడం, వ్యవసాయాన్ని నమ్ముకున్న రేషన్‌కార్డు లేని రైతులకు ఈ పథకం వర్తింపజేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్లయంతో చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి పథకాలను పూర్తి చేసి సాగునీరు అందించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేసి అత్యధిక స్థానాల్లో సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు. తిప్పర్తి రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్, నాయకులు బొడ్డు వెంకన్న, పల్లె యాదయ్య, దోటి వెంకన్న, గంట రమేష్, బోయపల్లి బిక్షమయ్య, ఊషయ్య, నర్సింహ, శివర్ల లింగస్వామి, పరమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం అందించాలి'

హాలియా, ఆగస్టు 9: విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లజెల్లి జగదీష్, కోరే రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి హాలియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా హాస్టల్ విద్యార్థులకు నేటి వరకు నోట్ పుస్తకాలు, దుస్తులు, దుప్పట్లు అందించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు వర్షిత్, జానీ, అంజలి, అఖిల్, మహేష్, అరవింద్, అంజనేయులు, మహేందర్, యశ్వంత్ పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్రం విఫలం

హాలియా, ఆగస్టు 9: గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. హాలియాలో శుక్రవారం నిర్వహించిన ఆదివాసీ గిరిజన దినోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు మేరావత్ మునినాయక్, దేపావత్ శివాజీ, రమావత్ నరేస్, ధరావత్ హరి, నేనావత్ అశోక్, కొర్ర రాజు రాజునాయక్, లాలు, సుందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

దామరచర్ల, మాడ్గులపల్లి, ఆగస్టు 9: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన బాధితుల కోసం సీపీఎం, సీఐటీయూ, వ్యవసాయ, గిరిజన సంఘం నాయకులు శుక్రవారం విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా దామరచర్ల, మాడ్గులపల్లి సీపీఎం మండల కార్యదర్శులు మాలోతు వినోద్‌నాయక్, రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రప్రభు త్వం ఈ విషయంలో రాజకీయ కోణంలో చూడకుండా ప్రకృతి వైపరీత్యానికి సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పాపానాయక్, శ్రీనునాయక్, విజయ్, శ్రీకర్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

మర్రిగూడ, ఆగస్టు 9: ఎస్సీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గ్యార గోపాల్ అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల బహిరంగ సభలో ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గ్యార యాదగిరి, గ్యార రామలింగం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు పందుల రాములుగౌడ్, వీనపల్లి శ్రీనివాసరావు, అంబోతు భాస్కర్, రమేష్, వెంకటేష్, యాదయ్య, శోభన్‌బాబు పాల్గొన్నారు.

హర్‌ఘర్ తిరంగా యాత్ర జయప్రదం చేయాలి

మునుగోడు, ఆగస్టు 9: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే హర్‌ఘర్ తిరంగా యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులు సోమ నర్సింహ, బొడిగె అశోక్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేయాలని సూచించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్యయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్‌గౌడ్, కమ్మంపాటి నర్సింహ, శ్రీహరి సతీ ష్, శ్రీనివాస్, యాదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ క్రీడను నేర్చుకోవాలి: డీవైఎస్‌వో

నల్లగొండ స్పోర్ట్స్, ఆగస్టు 9: ఆత్మరక్షణకు మార్షల్ క్రీడను నేర్చుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండీ. మక్బూల్‌అహ్మద్ కోరారు. జిల్లా కేంద్రంలోని విన్నర్ వరల్డ్ తైక్వాండో అకాడమీలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువకులు క్రీడా పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం రాష్ట్ర నాయకులు కలీం, ది తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ యూనుస్ కమాల్, కోచ్ అంబటి ప్రణీత్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు మైనారిటీ ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశం

నాగార్జునసాగర్, ఆగస్టు 9: నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఆదివారం మైనారిటీ సంక్షేమ సంఘం ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. సమావేశానికి నేషనల్ కౌన్సిల్ సభ్యుడు షఫ్రక్ చాంద్ పాష, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ పాల్గొంటారని తెలిపారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



మిర్యాలగూడ పట్టణంలో డ్రైనేజీ శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్, చిట్యాలరూరల్, శాలిగౌరారం, హాలియా, అడవిదేవులపల్లి, ఆగస్టు 9: మానవ మనుగడకు ఆధారమైన చెట్లను సంరక్షించాలని, మొక్కలను నాటి పరిరక్షించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటి, ఇంకుడుగుంతలను తీశారు. నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటి ప్రకృతి వనంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

● పట్టణంలోని వెంకటరమణ రైస్‌మిల్లు యాజమాన్యం ఆధ్వర్యంలో 250 మొక్కలు, అనంతరం పట్టణంలోని బకాల్‌వాడీ ప్రభుత్వ పాఠశాలలో అటవీ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. మునిసిపాలిటీ ఆధ్వర్యం లో 2కే రన్ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి శంకర్‌రావు, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఎంపీవో రమేష్, ఏపీవో కళావతి, టీపీ రాజేశ్వరి, సిబ్బంది సతీష్, కృష్ణమూర్తి, మునిసిపల్ కమిషనర్ యూసుఫ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, సభ్యులు కర్నాటి రమేష్, వెంకరమణ చౌదరి, ఫారెస్ట్ అధికారులు, నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధు, యాదగిరి, రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

● చిట్యాల మండలంలోని ఉరుమడ్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌పీ జయలక్ష్మి మాట్లాడుతూ పరిశుభ్రత పాటించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చని, జీవనశైలిలో స్వచ్ఛదనం భాగమేనని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, నాయకులు యాదగిరి, బుద్దుడు, రమేష్ పాల్గొన్నారు.

● శాలిగౌరారంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించారు. ఆస్పత్రి చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు కార్యక్రమంలో ఉపాధిహామీ టీఏ రవికుమార్, ఎఫ్ఏ బట్ట సైదులు, నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

● హాలియాలోని పంగవానికుంట గ్రామంలో డీఈవో భిక్షపతి, ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను ఎక్స్‌కవేటర్ సహాయంతో శుభ్రం చేయించారు.

● అడవిదేవులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎంపీడీవో కరుణాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ లిస్టుపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో మోసిన్‌బీన్‌అహ్మద్, ట్రైనర్ ఉమామహేష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నాగుల పంచమి

● *కిటకిటలాడిన ఆలయాలు*



ఎల్లమ్మ ఆలయంలో ఆశీర్వాదం తీసుకుంటున్న మహిళలు

నల్లగొండ కల్చరల్, కనగల్, చింతపల్లి, హాలియా ఆగస్టు 9: శ్రావణమాసం సందర్భంగా నాగుల పంచమి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పానగల్లు శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం, షేర్‌బంగ్లాలోని సంతోషిమాత దేవాలయం, వీటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలోని నాగులపుట్ట వద్ద మహిళలు తెల్లవారుజాము నుంచే భక్తిశ్రద్ధలతో నాగదేవతకు పూజలు చేశారు. పుట్టలో పాలు పోశారు. పసుపు, కుంకుమలతో అలంకరించి కొబ్బరికాయలను కొట్టి పూజించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రావణమాసం పూజలను అర్చకస్వాములు ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా అర్చకులు పూజలు చేశారు. కార్యక్రమంలో



నల్లగొడలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మహిళలు

మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకాఎల్లమ్మ ఆలయంలో నాగపంచమిని పురస్కరించుకుని అమ్మవారు ఆదిపరాశక్తిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు నిర్వహించారు. నాగపంచమి సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోసి నాగ పడిగలకు మొక్కుకున్నారు. వేపకొమ్మలకు ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

● చింతపల్లి మండలంలోని వేంకటేశ్వరనగర్‌లో మహిళలు పుట్టలో పాలు పోశారు.

● అనుముల మండలం, హాలియా మునిసిపాలిటీలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియాలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేషన్ బియ్యం అమ్మినా, కొన్నా నేరం

● *డీఎస్‌వో వెంకటేశ్వర్లు*



రేషన్‌దుకాణాన్ని తనిఖీ చేస్తున్న బృందం సభ్యులు

నల్లగొండ టౌన్, నల్లగొండరూరల్, ఆగస్టు 9: రేషన్ అమ్మినా, కొన్నా నేరమని, బియ్యాన్ని కొనుగోలు చేస్తే వారి గుర్తింపు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి.వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు హెచ్చరించారు. నల్లగొండలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, హైదరాబాద్‌కు చెందన టాస్క్‌ఫోర్స్ టీం సంయుక్తంగా ఐదు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని సుమారు 40 ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ కూడా విధిగా సమయపాలన పాటించాలన్నారు. లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డుదారులు కూడా విధిగా బియ్యం తీసుకెళ్లాలని, ఎవరికైనా విక్రయిస్తే వారి కార్డులను రద్దు చేస్తామని అన్నారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు లింగస్వామి, దీపక్, జావిద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై టాస్‌ఫోర్స్ టీం సభ్యులు అంజయ్య, చారి, పుల్లయ్య, పాషా పాల్గొన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

మునుగోడు, ఆగస్టు 9: హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మునుగోడులోని బీసీ బాలికల హాస్టల్ వద్ద శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ హాస్టల్ భవనం పూర్తి శిథిలావస్థలో ఉందని, బీసీ బాలుర హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుండగా బీసీ బాలికల హాస్టల్‌లో మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గోపగోని ఉదయ్, పగిళ్ల కార్తీక్, కిరణ్, మహేష్, కల్వ మంజుల, మమత తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలి



నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకురాళ్లు

నల్లగొండ రూరల్, ఆగస్టు 9: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని క్లాక్ సెంటర్లో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీఎం నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బరితెగించి మహిళల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని అన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.9 లక్షలు

కనగల్, ఆగస్టు 9: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం అధికారులు లెక్కించారు. 60 రోజులకు 9లక్షల 41వేల 846 ఆదాయం సమకూరిందని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, ఈవో జయరామయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్సిరెడ్డి, ఉత్సవకమిటీ మాజీ చైర్మన్ చెనగోని నగేష్ గౌడ్, ఎస్ఏ చంద్రయ్య, అధికారులు నాగేశ్వర్‌రావు, ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

డి-8, 9 పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేస్తాం

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 9: పెండింగ్‌లో ఉన్న డి-8, 9 పనులను సత్వరమే పూర్తి చేసి సాగునీరు అందిస్తామని జడ్పీ వైస్ మాజీచైర్మన్ కర్నాటి లింగారెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్‌లో శుక్రవారం ఆయన్ను కలిసిన ఎల్లాపురం తండా రైతులతో మాట్లాడారు. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సహకారంతో సుమారు రూ.55 లక్షల నిధులతో కాల్వలకు మరమ్మతులు నిర్వహించినట్లు తెలిపారు. కాల్వ చివరి ఆయకట్టు గ్రామమైన ఎల్లాపురం తండా వరకు నీటిని అందించేలా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మెరావత్ మునినాయక్, నాయకులు కొర్ర భీమ్లానాయక్, కొర్ర శంకర్‌నాయక్, రాజునాయక్, శౌరి, బిచ్యాలు, నాగేందర్, హచ్చు, బాల్యా, ముని, నాగ, స్వామి, రంగా పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ నూతన నూతన కమిటీ ఎన్నిక

రామగిరి, ఆగస్టు 9: బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నూతన కమిటీ ఎంపిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు చింత రామకృష్ణ, గ్యార యాదగిరి, కొమ్ము రామదాసు, లింగస్వామి, మహేష్, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, సైదులు, శివ, కార్యదర్శులు నాగరాజు, భిక్షపతి, కిషోర్, లింగస్వామి, కోశాధికారి లక్ష్మణ్, అధికార ప్రతినిధి గాలయ్య, కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

ప్రతి ఎకరాకు సాగునీరందించడమే లక్ష్యం

● *ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్*



సాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, ఆగస్టు 9: దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండలంలోని పెండ్లిపాకల రిజర్వాయ ర్ నుం చి ఆయకట్టుకు శుక్రవారం ఆయన నీటిని విడుదల చేసి మాట్లాడారు. ప్రభుత్వం రైతు సంక్షేమాని కి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇప్పటికే చాలా వరకు అమలు చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

దేవరకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లిలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొన్నారు. కొండమల్లేపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పత్రాల పంపిణీ చేసి మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం కొండమల్లేపల్లిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని మొక్కలు నాటారు.

● ఆపద సమయాల్లో ఆపద్బంధు సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 57మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

● ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఇరిగేషన్ శాఖ డీఈ రమేష్, ఏఈ భాస్కర్‌రావు, సంతోష్‌రెడ్డి, నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, దూదిపాల వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, పస్నూరి యుగంధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, మేకల శ్రీనివాస్‌యాదవ్, కొర్ర రాంసింగ్‌నాయక్, కిన్నెర హరికృష్ణ, రాణి రాజునాయక్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు





జెండాను ఆవిష్కరిస్తున్న మోహన్‌రెడ్డి, మిర్యాలగూడలో మొక్క నాటుతున్న మిట్టపల్లి వెంకటేష్

నల్లగొండటౌన్, హాలియా, తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 9: కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని, యూత్ కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన నాయకులను తయారు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. నల్లగొండలోని మంత్రి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా చూడాలన్నారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్‌రెడ్డి, రంజిత్, అజారుద్దీన్, నరేష్ పటేల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

● హాలియాలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు నకిరేకంటి సైదులు, కమతం జగదీశ్వర్‌రెడ్డి, భాను, అమరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, వసంత్‌కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మునినాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు అనుముల అంజి, శివాజీనాయక్, కుర్ర శంకర్‌నాయక్, చందునాయక్, కుర్రరాజునాయక్, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

రామగిరి: బీజేపీ అధికార ప్రతినిధిగా నల్లగొండ పట్టణానికి ఐత రాజు సిద్ధు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు.

అడవిదేవులపల్లి: బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలానికి చెందిన కరంతోడ్ మంగ్తానాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

చింతపల్లి: చింతపల్లి మండల కేంద్రంలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆర్‌బీహెచ్‌కే వైద్య బృందం సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ చిన్నారులకు క్రమశిక్షణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు.

మునుగోడు: మునుగోడులో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా నాయకుడు పందుల సురేష్‌కుమార్ కోరారు.

చింతపల్లి: విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హన్మంతు అన్నారు. మండలంలోని వేంకటేశ్వరనగర్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విద్య నేర్చుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాల్సిన అవసరం ఉందన్నారు.

శాలిగౌరారం: మండలంలోని అంబారిపేట బీఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ మొలుగూరి యాకోబ్(55) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. యాకోబ్ అకాల మృతిపై పార్టీ నాయకులు, గ్రామస్థులు సం తాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

దేవరకొండ: జనగామలో న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ దేవరకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, రమాశంకర్, ఉమామహేశ్వర్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు ప్రతీ రోజు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి ఇబ్బంది ఎదురైతే తమకు సమాచారం అందిచాలని సూచించారు.

దేవరకొండ: వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి సమావేశం ఈ నెల 10వ తేదీన పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు మొగిళ్ల వెంగళయ్య తెలిపారు.

దేవరకొండ: దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లి మీదుగా నాగార్జునసాగర్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డీఎం తల్లాడ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

దేవరకొండ: దేవరకొండ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీఏ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఉపకేంద్ర పరిధిలో రోడ్డు వెంబడి చెట్లను తొలగించడం, విద్యుత్ వైర్లను సరిచేయడానికి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

నల్లగొండ కల్చరల్: పట్టణంలోని తులసీనగర్ శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రాత్రి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కుశలయ్య తెలిపారు. షష్ఠి తిథిని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్య హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మిర్యాలగూడ టౌన్: సాగర్‌కు పల్లెవెలుగు బస్సులు నడిపించనున్నట్లు ఆర్టీసీ డీఎం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో శని, ఆదివారాల్లో డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపిస్తామన్నారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిర్యాలగూడ టౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం ఏపీ సీఎం చంద్రబాబు కృషి చేశారని టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోగుల సైదులుగౌడ్ తెలిపారు. సకల జనుల సంక్షేమానికి పెద్దపీట వేసే చంద్రబాబు మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేందుకు అలనాడే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రతిపాదించారని గుర్తు చేశారు.

తిరుమలగిరి(సాగర్): ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని మండల నోడల్ అధికారి కె.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాపోలు పరమేష్, విజయలక్ష్మీ, లింగమ్మలను పాఠశాలలో హెచ్‌ఎం బాణావత్ సక్రునాయక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.

హాలియా: అనుముల మండలం పంగవానికుంటతండాకు చెందిన ఎస్పీ(అడ్మిన్ అక్టోపస్) మెగావత్ వెంకటేశ్వర్లునాయక్ కుమారుడు చంద్రతేజ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వక్ఫ్ భూముల సవరణను ఆపాలని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూక్ అన్నారు. వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కేంద్రం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తూ దేశంలో అనేక నల్లచట్టాలకు రూపకల్పన చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సైదానాయక్, నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తిప్పర్తి: మాడ్గులపల్లి మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన బొమ్మకంటి హరీష్(25) అనే యువకుడు బొమ్మకల్ ఇసుక రీచ్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మండలకేంద్రంలోని నూకలవారి గూడెంకి ఇసుక తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న తిప్పర్తి పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకొని ట్రాక్టర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి. రాజు తెలిపారు.